బస్రా గ్రంథపాలకురాలు (ఇరాక్ నుండి ఒక నిజమైన కథ)

రచన మరియు చిత్రాలు: జీనెట్ వింటర్

- అలియా మహమ్మద్ బేకర్ ఇరాక్‌లోని బస్రా నగరంలో ఒక గ్రంథపాలకురాలు. పద్నాలుగు సంవత్సరాలుగా ఆమె లైబ్రరీ పుస్తకాలను ప్రేమించే వారి కోసం ఒక సమావేశ స్థలంగా ఉంది. కానీ ఇప్పుడది మారిపోయింది. ఇప్పుడు యుద్ధం వచ్చేసింది, మరియు ఆ లైబ్రరీ—దానిలో ఉన్న ముప్పై వేల పుస్తకాలతో కలిసి—శాశ్వతంగా నాశనం అవుతుందేమోనని అలియా భయపడుతోంది.యుద్ధం వల్ల నష్టపోయిన దేశంలో, సాధారణ ప్రజలకు—ప్రత్యేకంగా మహిళలకు—అధిక శక్తి లేకపోయినా, తన సమాజానికి అమూల్యమైన పుస్తకాల సంపదను కాపాడేందుకు ఒక గ్రంథపాలకురాలు చేసిన పోరాటాన్ని చెప్పే ఈ నిజ జీవిత కథ మనందరికీ ఒక విషయం గుర్తు చేస్తుంది: ప్రపంచమంతటా సాహిత్యంపై ప్రేమ మరియు జ్ఞానానికి గౌరవం ఎలాంటి హద్దులను తెలియవు.

“ఖొరాన్ లో, దేవుడు మొదటగా ప్రవక్త మహమ్మద్కు చెప్పింది ‘చదువు’ అనే మాట.”— అలియా మహమ్మద్ బేకర్*ది న్యూయార్క్ టైమ్స్, జూలై 27, 2003 నుండి



అలియా మహమ్మద్ బేకర్ ఇరాక్ అనే ఇసుకలతో నిండిన దేశంలోని ఓ పోర్ట్ నగరమైన బస్రా యొక్క గ్రంథపాలకురాలు.



ఆమె లైబ్రరీ పుస్తకాలను ప్రేమించే అందరికీ ఒక సమావేశ స్థలంగా ఉంటుంది.అక్కడ వారు ప్రపంచ విషయాల గురించి కూడా, ఆధ్యాత్మిక విషయాల గురించి కూడా చర్చించుకుంటారు.

ఇప్పటి వరకు – ఇప్పుడు, వాళ్ళు యుద్ధం గురించి మాత్రమే మాట్లాడుతున్నారు.

అలియా యుద్ధ అగ్నులు ఈ పుస్తకాలను నాశనం చేస్తాయేమో అని ఆందోళన చెందుతుంది. ఆ పుస్తకాలు ఆమెకు బంగారు పర్వతాల కంటే కూడా విలువైనవి.ఆ లైబ్రరీలో అన్ని భాషల్లో పుస్తకాలు ఉన్నాయి—కొత్త పుస్తకాలు, ప్రాచీన పుస్తకాలు, అలాగే ఏడు వందల సంవత్సరాల పాత మహమ్మద్ జీవిత చరిత్ర కూడా ఉంది.ఆమె ఆ పుస్తకాలను సురక్షిత ప్రదేశానికి తరలించేందుకు అనుమతి ఇవ్వమని గవర్నర్‌ను అడుగుతుంది.కానీ ఆయన నిరాకరిస్తాడు.

అందుకే అలియా విషయాలను తన చేతుల్లోకి తీసుకుంటుంది.రహస్యంగా, ప్రతి రాత్రి పని ముగిసిన తర్వాత పుస్తకాలను ఇంటికి తీసుకెళ్తుంది.ఆమె కారు నిండే వరకు వాటిని నెమ్మదిగా తీసుకువెళ్తుంది.



యుద్ధపు గుసగుసలు మరింత గట్టిగా వినిపించసాగాయి.ప్రభుత్వ కార్యాలయాలు లైబ్రరీలోకి మార్చబడతాయి.తుపాకులతో ఉన్న సైనికులు పైకప్పుపై కాపలా కాస్తున్నారు.అలియా వేచి చూస్తూ— చెడ్డదే జరుగుతుందేమో అని భయపడుతోంది.



అప్పుడు... పుకార్లు నిజమవుతాయి.



యుద్ధం బస్రాకు చేరుకుంది.

నగరం బాంబులు, తుపాకీ కాల్పుల హోరుతో

వెలిగిపోతోంది.



లైబ్రరీ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, సైనికులు ఒక్కొక్కరుగా లైబ్రరీని వదిలి వెళ్లిపోతున్నారని అలియా చూస్తుంది.చివరికి పుస్తకాలను కాపాడేందుకు అక్కడ అలియా ఒక్కరే మిగులుతుంది.



ఆమె లైబ్రరీ గోడ మీదుగా ఎదురుగా ఉన్న రెస్టారెంట్ యజమాని అయిన తన స్నేహితుడు అనీస్ మహమ్మద్‌ను పిలుస్తుంది.“ఈ పుస్తకాలను కాపాడటానికి నువ్వు నాకు సహాయం చేయగలవా?” అని అడుగుతుంది.



“వాటిని చుట్టడానికి ఈ తెరలను ఉపయోగించవచ్చు.”“నా దుకాణం నుంచి ఈ పెట్టెలు ఉన్నాయి.”“ఈ సంచులను ఉపయోగించగలవా?”“పుస్తకాలను తప్పకుండా కాపాడాలి.”

రాత్రంతా అలియా, అనీస్, అతని సోదరులు, అలాగే దుకాణదారులు మరియు పొరుగువారు కలిసి లైబ్రరీ అలమారల నుంచి పుస్తకాలను తీసి, ఏడు అడుగుల ఎత్తైన గోడపైగా ఒకరికి ఒకరు అందిస్తూ, అనీస్ రెస్టారెంట్‌లో దాచిపెడతారు.



పుస్తకాలు రహస్యంగానే దాచబడినవి ,
యుద్ధం కొనసాగుతూనే ఉంది.



తొమ్మిది రోజుల యుద్ధం తరువాత , ఒక
అగ్నిప్రమాదంలో గ్రంథాలయం పూర్తిగా
కాలిపోయింది.

మరుసటి రోజు, సైనికులు అనీస్ రెస్టారెంట్‌కు వచ్చారు.
“మీ దగ్గర తుపాకీ ఎందుకు ఉంది?” అని వారు అడిగారు .
“నా వ్యాపారాన్ని కాపాడుకోవడానికి,” అని అనీస్ బదులిచ్చాడు.
సైనికులు లోపల వెతకకుండానే వెళ్లిపోయారు.
వారికి తెలియదు నా రెస్టారెంట్‌లో మొత్తం గ్రంధాలయం ఉంది అని
, అనిస్ అనుకున్నాడు.



చివరకు, యుద్ధమనే మృగం ముందుకు కదులుతోంది.
పుస్తకాలను కాపాడాలంటే,నగరం నిశ్శబ్దంగా ఉన్నప్పుడే
వాటిని మళ్ళీ తరలించాలి.
కాబట్టి, ఆమె ఆ ముప్పై వేల పుస్తకాలన్నింటినీఆమె ఇంటికి
మరియు స్నేహితుల ఇళ్లకు తీసుకురావడానికి ఒక
ట్రక్కును అద్దెకు తీసుకుంది.

అలియా ఇంట్లో అంతటా పుస్తకాలే ఉంటాయి.

నేల, అల్మారాలను మరియు కిటికీలు నిండా పుస్తకాలే

మిగతా వాటికి దాదాపుగా చోటు లేకుండా పోయింది.

అలియా

ఎదురుచూస్తోంది.



ఆమె యుద్ధం ముగిసే వరకు వేచి

ఉంది .

ఆమె ఎదురుచూస్తూ, శాంతిని కలలు

కంటుంది.



ఆమె

ఎదురుచూస్తుంది...

మరియు కొత్త గ్రంథాలయం

గురించిన కలలు.

కానీ అప్పటి వరకు పుస్తకాలు సురక్షితంగా

ఉంటాయి –

బస్రా గ్రంథ పాలకురాలు వద్ద సురక్షితం.



రచయిత నుండి ఒక మాట

ఇరాక్‌పై దాడి 2003 ఏప్రిల్ 6న బస్రా నగరానికి చేరుకుంది. స్నేహితులు మరియు పొరుగువారి సహాయంతో, బస్రా సెంట్రల్ లైబ్రరీ ప్రధాన గ్రంథపాలకురాలు అలియా మహమ్మద్ బేకర్, లైబ్రరీ తొమ్మిది రోజుల తర్వాత కాలిపోవడానికి ముందు, దాని పుస్తకాలలో డెబ్బై శాతం వరకు రక్షించగలిగింది.ఈ సంఘటనలను ప్రపంచానికి తొలిసారిగా The New York Times రిపోర్టర్ Shaila K. Dewan వెల్లడించారు. ఆమె బస్రాలోని అనీస్ మహమ్మద్ రెస్టారెంట్ (హమ్దూస్)ను సందర్శించినప్పుడు అలియా మరియు లైబ్రరీ గురించి తెలుసుకున్నారు. ఈ రెస్టారెంట్ లైబ్రరీకి సమీపంలో ఉండి, బస్రాలో అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.షైలాకు అనీస్ యుద్ధం గురించి చెప్పడానికి ఒక అద్భుతమైన కథ ఉందని ఆమె అనువాదకుడు చెప్పాడు. అందుకే ఆమె అతనితో మాట్లాడేందుకు ఒక అపాయింట్మెంట్ పెట్టుకున్నారు. ఆ చర్చలో అలియా కూడా పాల్గొంది, మరియు ఇద్దరూ కలిసి ఈ అద్భుతమైన కథను ప్రపంచంతో పంచుకున్నారు.లైబ్రరీ నాశనం అయిన కొద్ది రోజుల తర్వాత, అలియాకు స్ట్రోక్ వచ్చి గుండె శస్త్రచికిత్స కూడా చేయించుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఆమె క్రమంగా కోలుకుంటోంది. అన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, లైబ్రరీని తిరిగి నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది.